


ప్రజాజ్యోతి
ఖమ్మం
మంగళవారం 27-2-2024 పేజీలు : 6




# శిధిలావస్థకి చేరుకున్న అంగన్వాడీ కేంద్రం

**- భయాందోళనలో బిక్కు బిక్కుమంటూన్న చిన్నారులు - రైతు వేదికలో ఆశ్రయం పొందుతున్న పిల్లలు**

**బోనకల్, ఫిబ్రవరి 26, ప్రజాజ్యోతి:** బోనకల్ మండల పరిధిలోని గోవిందాపురం(ఏ) గ్రామంలోని అంగన్వాడి భవనం శిథిలావస్థకు చేరుకుంది. దీంతో ప్రతిరోజు అంగన్వాడి కి హాజరవుతున్న చిన్నారులకు కాంగ్రెస్ నాయకులు భాగం నాగేశ్వరరావు నాడు నిర్మించిన రైతు వేదికలోకి అంగన్వాడి కేంద్రాన్ని తరలించారు.బాగం నాగేశ్వరరావు చిన్నారులకు హార్లిక్స్, పండ్లు అందజేశారు.గది పైపెచ్చులు ఊడి పడుతుండటంతో చిన్నారులు భయాందోళనకు గురవుతున్నారనీ అంగన్వాడి టీచర్ లక్ష్మీ తెలిపారు.అంగన్వాడీ కేంద్రం పూర్తిగా శిథిలావస్థలో ఉందని,గతంలో పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి



తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు.దీంతో చేసేదేమీ లేక కాంగ్రెస్ నాయకులు భాగం నాగేశ్వరరావు ను ఆశ్రయించగా నాడు వారు నిర్మించిన రైతు వేదికలో అంగన్వాడీ కేంద్రాన్ని నడుపుకోవాలని సలహా ఇచ్చినట్లు చెప్పారు.అంగన్వాడీ భవన మరమ్మత్తుల కోసం నిధులు మంజూరు చేయాలని ఆళ్లపాడు ఎంపిటిసి పారా శ్రీదేవి భట్టి విక్రమార్కని కోరారు.2019లో సుమారు నాలుగు లక్షల రూపాయల ఖర్చుతో సొంత స్థలంలో ఆయన ఈ వేదికను నిర్మించారు. ప్రస్తుత రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ రైతు వేదికను ఆనాడు ప్రారంభించారు.నాటినుండి నేటి వరకు గ్రామ ప్రజలు పలు విధాలుగా ఈ వేదికను



ఉపయోగించుకుంటున్నారు.ఇప్పటికైనా సంక్షేమ శాఖ అధికారులు స్పందించి నూతన అంగన్వాడీ కేంద్రాన్ని మంజూరు చేయాలని పిల్లల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.



## చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు

**- నాగులవంచ, జగన్నాధపురంలో అక్రమంగా చెరువు మట్టి వ్యాపారం - పట్టించుకోని అధికారులు**

మిగతా 2లో...



**చింతకాని,ఫిబ్రవరి 26 ప్రజాజ్యోతి** రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదుమేముంది అనే చందంగా అనుమతులు లేకుండా జోరుగా చెరువు మట్టిని అక్రమంగా తరలిస్తున్న పరిస్థితి మండల పరిధిలోని నాగులవంచ జగన్నాధపురం నెలకుంది మండల పరిధిలోని నాగలవంచ గ్రామంలో రెడ్డి చెరువు జగన్నాధపురం గ్రామంలో ఉన్న తుమ్మలమ్మ చెరువులో ఏకంగా జెసిపి యాజమాన్యాలు కుమ్మక్కై మట్టి అమ్మకాలు జరుపుతున్నారు మండల కేంద్రానికి కుత వె ట దూరంలో ఉన్న చెరువులలో అక్రమంగా జెసిపిల సహాయంతో పట్ట పగలే ట్రాక్టర్ల ద్వారా చెరువు మట్టి తోలకాలు జోరుగా సాగుతున్న కానీ అధికారులు కనీసం చలనం లేకుండా పోయిందని స్థానికులు మండిపడుతున్నారు...



## ధరణీ పైనే దరఖాస్తులు

**- గ్రీవెన్స్ కు భారీగా తరలివచ్చిన ప్రజలు**

**- అర్జీలను సత్వరమే పరిష్కరించేందుకు దృష్టి సారించాలి**

5

# ప్రభుత్వ భూములను భూమిలేని నిరుపేదలకు పంచాలి

### బిఎస్పి పార్టీ మండల నాయకులు తాహాసిల్దార్ కి వినతి




**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 26, ప్రజాజ్యోతి :**
తిరుమలాయపాలెం మండల కేంద్ర పరిధిలో ఉన్న ఎంతోమంది భూస్వాముల భూములకు, పట్టాదారి పాస్ పుస్తకం లో ఉన్న భూములకు సంబంధం లేకుండా ఉన్న పరిస్థితి కొనసాగుతుంది ఎవరు అంతట వారు వారి సరిహద్దు పోరంబోకు (ప్రభుత్వ భూములను) కలుపుకొని భూస్వాములు భూమిని పెంచుకొని అభివృద్ధి చెందుతుంటే భూమి లేని నిరుపేదలు ఇంకా పేదరికంలోకి నెట్టి వేయబడుతున్నారు ఇట్టి విషయమై బహుజన్ సమాజ్ పార్టీ మండల నాయకులు సోమవారం తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు వారు మాట్లాడుతూ ప్రభుత్వ భూములను గుర్తించి, అన్యక్రాంతమైన ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకొని, మండల కేంద్రంలో ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టి, బిసి, మైనారిటీ, ఓసి ల లోని అసలు భూమిలేని నిరుపేద వర్గాలను ప్రభుత్వం గుర్తించి, వారికి భూములు పంచినట్లయితే , వారు సమాజం లో వెనకకు నెట్ట వేయబడకుండా, ఆత్మగౌరవంతో పనిచేసుకొని జీవనమును కొనసాగిస్తారని బహుజన్ సమాజ్ పార్టీ కోరు కుంటుంది, అలాగే సొంత భూముల యజమానులు వారి ప్రక్కన ఉన్నటువంటి ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోవడం ద్వారా , వారు ఇంకా ధనికులుగా, ఎదుగుతున్నారు, భూమిలేని నిరుపేదలు మాత్రం ఇంకాను అభివృద్ధికి ఆమడ దూరంలో , నిరుపేదలగానే కొనసాగుతున్నారు, అన్యక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములను గుర్తించి వాటికి సరిహద్దులను ఏర్పాటు చేసి, పై అధికారులతో సంప్రదింపులు జరిపి, భవిష్యత్తులోనైనా భూమిలేని నిరుపేదలకు భూమిని పంచి పెట్టాలని బహుజన్ సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో నల్లగట్టు శంకర్, మట్టే నాగేశ్వరావు, కొమ్ము పూలే, పోలేపంగు మల్సూర్, పల్లెల రాజేంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు

### - నాగులవంచ, జగన్నాధపురం లో అక్రమంగా చెరువు మట్టి వ్యాపారం - పట్టించుకోని అధికారులు



**చింతకాని,ఫిబ్రవరి 26 ప్రజాజ్యోతి**
రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదుమేముంది అనే చందంగా అనుమతులు లేకుండా జోరుగా చెరువు మట్టిని అక్రమంగా తరలిస్తున్న పరిస్థితి మండల పరిధిలోని నాగులవంచ జగన్నాధపురం నెలకుంది మండల పరిధిలోని నాగలవంచ గ్రామంలో రెడ్డి చెరువు జగన్నాధపురం గ్రామంలో ఉన్న తుమ్ములమ్మ చెరువులో ఏకంగా జెసిపి యాజమాన్యాలు కుమ్మక్కై మట్టి అమ్మకాలు జరుపుతున్నారు మండల కేంద్రానికి కుత వె ట దూరంలో ఉన్న చెరువులలో అక్రమంగా జెసిపిల సహాయంతో పట్ట పగలే ట్రాక్టర్ల ద్వారా చెరువు మట్టి తోలకాలు జోరుగా సాగుతున్న కానీ అధికారులు కనీసం చలనం లేకుండా పోయిందని స్థానికులు మండిపడుతున్నారు చెరువు మట్టి తోలాలంటే సంబంధించినటువంటి ఇరిగేషన్ రెవెన్యూ శాఖల నుంచి రైతులు అనుమతులు తీసుకోవాలి ముందస్తుగానే డీడీలు కట్టాలి ఆ తర్వాత అనుమతులు వస్తాయి ఇలాంటిది ఏమీ లేదు నిబంధనలకు విరుద్ధంగా తోలకలు జరగటం.... అనుమతులు లేవు.... నిబంధనలను సైతం పాతాళానికి తొక్కి అదురు బెదురు లేకుండా అక్రమంగా కాసులకు మట్టి నమ్ముకుంటున్న దుస్థితి నెలకొంది ఇంత జరుగుతున్న గాని అధికారులు మాత్రం చలనం లేకుండా నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికు లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి అక్రమ తో లకాలను నిలిపివేయాలని ఈ అక్రమానికి పాల్పడిన జెసిపి యాజమాన్యాలు ట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని పలువురు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# మండల వైద్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం



**ప్రజాజ్యోతి, ఏన్కూర్ – ఫిబ్రవరి 26.**
మండల పరిధిలోని ఎర్రబోడు తండాలో సోమవారం ఏన్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. గత నెల నుంచి జ్వరాలు వచ్చి తగ్గిపోయినప్పటికీ, గ్రామస్తులు విపరీతమైన కీళ్ల నొప్పులతో బాధపడుతున్నారు. దీంతో ఇక్కడ వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి 62 మందికి వైద్య పరీక్షలు చేశారు. 20 మందికి రక్తనమూలాలు సేకరించి టీ హబ్ ద్వారా పరీక్షలు నిర్వహించనున్నారు. కీళ్ల నొప్పులకు గల కారణాలను తెలుసుకుం టున్నారు. ఉచితంగా మందులను అందజేశారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రాములు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# టీడీపీ సీనియర్ నాయకుడు ఎల్నాటి వెంకటప్పయ్య గుండెపోటుతో మృతి

### ఘన నివాళి అర్పించిన నాయకులు

**కొణిజర్ల ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి:**
మండల పరిధిలో పెద్దగోపతి గ్రామానికి చెందిన ప్రముఖ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఎల్లాటి వెంకటప్పయ్య( 97 సంవత్సరాలు)సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టీడీపీ శ్రేణులు, జిల్లా వ్యాప్తంగా వివిధ పార్టీల నాయకులు పెద్దగోపతి గ్రామంలోని వెంకటప్పయ్య భౌతిక ఖాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు జిల్లా స్థాయిలో పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేశారని, నిబద్ధత గల మహా నాయకుడని, ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన సేవలను కొనియాడారు. నివాళులర్పించిన వారిలో ఖమ్మం జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ రామనాథన్, హరీష్, కొండ బాల కర్ణాకర్, మోత్కూరు వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు తాతా సుధాకర్ రావు,చింతకాని సాహిద్దీన్, తల్లాడ అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వరావు, తాళ్లూరు అప్పారావు, ప్రధాన కార్యదర్శి కేతినేని నరేష, తాళ్లూరి అప్పారావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పువాళ్ళ దుర్గ ప్రసాద్, జిల్లా అధ్యక్షులు పోట్ల నాగేశ్వరావు, మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు, వడ్డే నారాయణరావు, కోసూరి శ్రీనివాసరావు, స్థానిక కొనిజర్ల మండల ఎంపీపీ గోసు మధు, శ్రీను,వెంకటేశ్వర్లు, పువ్వాడ నాగేశ్వరావు, దొండపాటి రమేష్,ఎర్రా బాబు, బొంతు రాంబాబు,చెరుకుమల్లి కుటుంబరావు, నరసయ్య, కొండ బాల కోటేశ్వరావు, మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, మంకెన్న రమేష్,శ్రీను గొల్లపూడి హరికృష్ణ, ఆమ్ ఆద్మీ అధ్యక్షుడు స్వర్ణ సుబ్బారావు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు,కుటుంబ సభ్యులు బంధువులు ఉన్నారు.



## నేషనల్ కాన్ఫరెన్స్‌కు నారపోగు వెంకట్ హాజరు

**తల్లాడ, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి న్యూస్):**



హైదరాబాదులోని ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీలో మూడు రోజులు పాటు జరిగే నేషనల్ కాన్ఫరెన్స్ కు హాజరుకావాలని ఖమ్మంజిల్లా తల్లాడ మండలంలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నారపోగు వెంకట్(వెంకటేశ్వర్లు) కు ఆహ్వానం అందింది. నేటి నుండి మూడు రోజులు పాటు డిపార్ట్మెంట్ ఆఫ్ సోషియాలజీ ఆధ్వర్యంలో తెలంగాణ పునర్నిర్మాణం, ఎదురవుతున్న సవాళ్లు, అనుసరించాల్సిన విధానాలపై ప్రత్యేక సదస్సు జరగనుంది. ఈ కార్యక్రమానికి ఆయన హాజరుకానున్నారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ ఈ కాన్ఫరెన్స్కు ఆతిధ్యం అందడం అభినందనీయమన్నారు. ఇక్కడ జరిగే తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావటం సంతోషకరమన్నారు. ఈ అవకాశం కల్పించినందుకు నిర్వాహకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సిసిరోడ్లకు శంకుస్థాపన చేసిన మాజీ సర్పంచ్ మమత

**తల్లాడ, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి న్యూస్):**



తల్లాడ మండలంలోని అన్నారు గూడెం గ్రామంలో సిసిరోడ్లకు గ్రామ మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఈ రోడ్లు మంజూరైనట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అన్నారుగూడెం సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, మాజీ ఎంపిటిసి తాళ్ల జోసెఫ్, కాంగ్రెస్ నాయకులు తుమ్మలపల్లి రమేష్, యల్లంకి వెంకటేశ్వరరావు, పొన్నం కృష్ణయ్య, గోవిందు శ్రీనివాసరావు ట్రాక్టర్, గోవిందు సురేష్, తోట వెంకటేశ్వర్లు, కోసూరు రామారావు, స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా కాశీ విశ్వేశ్వర సప్తమ వార్షిక కళ్యాణం

**ఏన్కూర్-ఫిబ్రవరి 26, ప్రజాజ్యోతి :**



ఏన్కూరు మండలం, బురద రాఘవపురం గ్రామంలో శనివారం శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ పంచనాగ ఛత్రధర శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర మహాకావడి ఉత్సవం వైభవంగా జరిగింది. సప్తమ వార్షిక కళ్యాణ మహోత్సవం సందర్భంగా శ్రీ వల్లి దేవసేన సమేత పంచ నాగ ఛత్రధర శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఉదయం మహాకావడి సేవ సాయంత్రం కల్యాణ మహోత్సవ కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. అనంతరం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రతిఏటా ఈ గ్రామంలోని పురాతన కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో వార్షికోత్సవ కార్యక్రమాలు, కళ్యాణ మహోత్సవాలు ఘనంగా పూజా కార్యక్రమాలు జరుగుతూ ఉంటాయి. మహాశివరాత్రి రోజున రుద్రాభిషేక కార్యక్రమాలు జరుగుతుంటాయి. ఈ మహా కావడి ఉత్సవంలో భారీగా భక్తులు మరియు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల్లో మౌలిక సదుపాయాలు ఎక్కడ

**- జిల్లా గ్రంథాలయాన్ని త్వరితగతిన ఏర్పాటు చేయాలి - ఎఐఎస్ఎఫ్ అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్**





ఖమ్మం ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి. జిల్లావ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా సమితి కార్యదర్శి ఇటికాల రామకృష్ణ ప్రభుత్వానికి కోరారు.స్థానిక ఖమ్మం ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఉన్న గ్రంధాలాయాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని,పోటీ పరీక్షలతో పాటు వివిధ రకాల ఎంట్రన్స్ పరీక్షలకు నోటిఫికేషన్లు విడుదలవుతున్న నేపథ్యంలో జిల్లా కేంద్రంలో గ్రంధాలయాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సోమవారం కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం %ఋరాజ% ద్వారా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు నోటిఫికేషన్ ఇస్తున్న తరుణంలో విద్యార్థి నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న తరుణంలో ప్రభుత్వ గ్రంథాలయాల్లో పోటీ పరీక్షలకు చదువుకోడానికి కావాల్సిన స్టడీ మెటీరియల్ లేకపోవడం వలన విద్యార్థి నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. పేద విద్యార్థులు నిరుద్యోగులు ప్రవేట్ కోచింగ్ సెంటర్స్ కు వెళ్లి లక్షల్లో రుసుములు కట్టి చదువుకునే స్తోమత లేక ఇటు ప్రభుత్వ గ్రంథాలయాల్లో పోటీ పరీక్షలకు అవసరమైన స్టడీ మెటీరియల్ లేకపోవడంతో పోటీ పరీక్షల రాణించలేకపోతున్నారని ఆయన అన్నారు. విద్యార్థుల సంఖ్య కనుగుణంగా గ్రంధాలయాలు ఏర్పాటు చేయాలన్నారు.ప్రభుత్వం చొరవ చూపి జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాల్లో నిరుద్యోగ విద్యార్థులకు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందుబాటు ఉంచే విధంగా చొరవ చూపాలన్నారు.గ్రంథాలయంలో విద్యార్థి నిరుద్యోగులకు మౌలిక సదుపాయాలతో పాటు గ్రంథాలయంలో ఖాళీగా ఉన్న సిబ్బంది పోస్టులను తక్షణమే భర్తీ చేయాలన్నారు దీనితోపాటు ప్రభుత్వ కళాశాలలో గ్రంథాలయాల్లో విద్యార్థులు కావాల్సిన పోటీ పరీక్షలకు మెటీరియల్ అందించాలని కోరారు. గ్రంథాలయంలో మంచినీటి సౌకర్యం మరుగుదొడ్లు మూత్రశాలలో మరియు గ్రంథాలయాన్ని విద్యార్థుల సమయానికి అనుగుణంగా తెరిచి ఉంచి విద్యార్థి నిరుద్యోగుల ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయాలనీ కలెక్టర్ ను కోరారు. జిల్లా కలెక్టర్ స్పందించి గ్రంథాలయాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు పుస్తకాలు స్టడీ మెటీరియల్ అందుబాటులో ఉంచుతామన్నారు.

జిల్లా గ్రంథాలయాన్ని కూడా నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ ఉపాధ్యక్షులు షేక్ నాగుల మేర రాకేష్, ప్రతాప్, అయ్యప్ప గోపి వెంకటేష్ ,సాయి, రాజు, గోపి ,చరణ్ పాల్గొన్నారు

# తెలంగాణ ప్రజల గొంతుక ఎంపీ నామ

**- గ్రామాలభివృద్ధి లో ఎంపీ నామ కీలక భూమిక - రోడ్ల మంజూరు ఘనత ఎంపీ నామదే**

**- పెండింగ్ ప్రాజెక్టులు, నిధులు పై పార్లమెంట్ లో నామ గళం - ఎంపీ నామకు మద్దతుగా నిలవాలి**



**మధిర ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి**

తెలంగాణా ప్రజల గొంతుక ఎంపీ నామ నాగేశ్వరరావు అని, గ్రామాల అభివృద్ధి లో ఖమ్మం పార్లమెంట్ సభ్యునిగా ఆయనది కీలక భూమిక అని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు. మధిర మండలం ఇల్లూరు గ్రామ అభివృద్ధి కోసం ఎంపీ నిధుల నుండి నామ నాగేశ్వరరావు మంజూరు చేసిన రూ. 10 లక్షల రూపాయలతో చేపట్టే రెండు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాలను అనుసంధానం చేస్తూ ఏర్పాటు చేసిన బీటీ రోడ్ల కోసం కేంద్ర ప్రభుత్వ పీఎంజియస్ వై పథకం నుండి కోట్లాది రూపాయలు మంజూరు చేయించిన ఘనత నామ నాగేశ్వరరావుకే దక్కుతుంది అన్నారు. పార్లమెంట్ లోపల బయట రాష్ట్రానికి రావాల్సిన పలు పెండింగ్ ప్రాజెక్ట్ లు, నిధుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రజల గొంతును గట్టిగా వినిపించి అలుపెరగని పోరాటం చేస్తున్న నామ నాగేశ్వరరావుకి అందరూ మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమం లో పార్టీ మండల అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు , మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు, నాయకులు మొండితోక జయకర్ , గ్రామ మాజీ సర్పంచ్ జవ్వాజి రవి,దామా శేషగిరి , బొగ్గుల వీరారెడ్డి , కొటారి రాఘవరావు, దామా కిశోర్ , మెట్టెల ప్రసాద్ , దుగ్గినేని వెంకట్రామయ్య , దామా రాఘవేంద్రరావు , కోట జమలయ్య , కోట నల్లయ్య , మడుపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు

# ధరణీ పైనే దరఖాస్తులు

**- గ్రీవెన్స్ కు భారీగా తరలివచ్చిన ప్రజలు - అర్జీలను సత్వరమే పరిష్కరించేందుకు దృష్టి సారించాలి**





**ఖమ్మం ఫిబ్రవరి,26:ప్రజాజ్యోతి**

"గ్రీవెన్స్ డే"లో అందిన అర్జీలను సత్వరమే పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్ డేలో జిల్లా కలెక్టర్ అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించి సత్వర చర్య నిమిత్తం సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సత్వర పరిష్కారం కలిగిన దరఖాస్తులు కల్లూరు మండలం ఖాన్‌ఖాన్‌పేటకు చెందిన తుమ్మల గంగాధరరావు తనకు గల వ్యవసాయ భూములు ఎ.3.13 కుంటలు, నిషేదిత భూములుగా ఉన్న వాటిని తొలగింపుకు సమర్పించిన దరఖాస్తును, తుమ్మల ఝూ న్సీకుమారికి సంబంధించిన 38 కుంటల వ్యవసాయ భూమిని నిషేదిత జాబితా నుండి తొలగించాల్సిందిగా సమర్పించిన దరఖాస్తును, కొణిజర్ల మండలం గుండ్రాతిమడుగు గ్రామంకు చెందిన పి.గోవిందరావు తనకు గల 18 కుంటల వ్యవసాయ భూమి మిస్సింగ్ జాబితాలో గలదని సమర్పించిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించి వెంటనే పరిష్కారం చూపారు. ఖమ్మం నగరం 59వ డివిజన్‌కు దానవాయిగూడెంకు చెందిన వెన్ను సుమతి తాము దానవాయిగూడెం కాలనీ ఇం.నెం.12-3-158/1760/40 నందు నివాసం ఉంటున్నామని తమకు జి.ఓ 58 క్రింద క్రమబద్దీకరించి, ఇంటి పట్టా మంజూరు చేయబడలేదని, దాని కారణంగా విద్యుత్ మీటరు కూడా ఇవ్వడంలేదని ఇంటిపట్టా, విద్యుత్ మీటరు ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఖమ్మం అర్బన్ మండల తహశీల్దారును ఆదేశించారు. తల్లాడ మండలం కేశవాపురం గ్రామస్తులు తమ గ్రామంలో ఎస్సీ మాదిగ కులముకు చెందిన మాగంటి కమల భర్త ఆదాము కడు బీదవారని వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం తహశీల్దారు తల్లాడను ఆదేశించారు. చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంకు చెందిన మండెపూడి బాబు, మండెపూడి సుధాకర్, అన్నదమ్ములు తమకు పాతర్లపాడు రెవెన్యూ సర్వేనెం.183/అ1లో య.3%--%20 కుంటల భూమి తమ తండ్రిగారి నుండి వారసత్వంగా వచ్చినదని, అట్టి భూమి ధరణిలో 0.50 గుంటల భూమి మాత్రమే నమోదు కావడం జరిగినదని, అట్టి భూమిని సర్వేచేసి, తమ భూమికి పట్టాదారు పాస్ బుక్ ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం తల్లాడ తహశీల్దారును ఆదేశించారు. కూసుమంచి మండలం గట్టుసింగారం గ్రామంకు చెందిన పెద్ది కేశవరావు తనకు గట్టుసింగారం రెవెన్యూ నందు సర్వేనెం.332/4 లో ఎ 1.500 కుంటల భూమి రికార్డులో ప్రోహిబ్కెటెడ్ ల్యాండ్‌గా నమోదు కావడం జరిగినదని, అట్టి నిషేధిత జాబితా నుండి తొలగించగలరని సమర్పించిన దరఖాస్తును దరఖాస్తును తగు చర్య నిమిత్తం తల్లాడ తహశీల్దారును ఆదేశించారు. కొణిజర్ల మండలం రాజ్యాతండాకు చెందిన తెజావత్ శోభన్ బాబు, తేజావత్ నాగరాజు తన తండ్రి గారి వద్ద నుండి ఖమ్మం అర్బన్ మండలం మల్లెమడుగు రెవెన్యూలో సర్వేనెం.160అ/2లో ఎ.1%--%26 గుంటలు భూమి వచ్చినదని అట్టి భూమిని తమ పేరున వారసత్వ రిజిస్ట్రేన్ చేయాల్సిందిగా కోరగా ఇబ్బందులకు గురి చేయడం జరిగినదని ఇట్టి భూమిని తమపేరున రిజిస్ట్రేషన్ చేయించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఖమ్మ అర్బన్ తహశీల్దారును ఆదేశించారు. పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామంకు చెందిన యడవల్లి నరేష్‌కుమార్ తనకు తన తండ్రి నుండి వారసత్వంగా మండల పాడు రెవెన్యూ నందు సర్వేనెం.244 నందు ఎ1%--%10 కుంటలు భూమి వచ్చినదని అందులో 0.34 కుంటలు విక్రయించగా మిగిలిన 0.16 కుంటలు ఉండగా 0.14 కుంటలు మాత్రమే ఇచ్చియున్నారని సర్వే చేయించి తనకు న్యాయం చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం పెనుబల్లి తహశీల్దారను ఆదేశించారు.

"గ్రీవెన్స్ డే"లో అసిస్టెంట్ శిక్షణ కలెక్టర్ మయాంక్ సిగ్, అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను విజయవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ వి. పి. గౌతమ్**



**ఖమ్మం ఫిబ్రవరి 26:ప్రజాజ్యోతి :** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి. పి. గౌతమ్ తెలిపారు. ఈ నెల 26 నుండి మర్చి -2 వరకు జరిగే వారోత్సవాల సందర్భంగా పొదుపు చేయడం అలవాటు చేసుకోండి, ఆర్థిక లాభాలను ఆర్జించండి, సైబర్ స్మార్ట్ అవ్వండి అనే వాల్ పోస్టర్లను అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. వాల్ పోస్టర్ల ఆవిష్కరణలో లీడ్ బ్యాంక్ మేనేజర్, శ్రీనివాస రెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర్ శర్మ, జిల్లా పరిషత్ సి.ఇ.ఓ.వినోద్, డి.ఐ.ఇ.ఓ. రవిబాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుబ్బారావు, ఏసీపీ సాంబయ్య, తదితరులు అధికారులు పాల్గొన్నారు.

## కిష్టయ్య బంజరు సమస్యలపై వినతి

**సానుకూలంగా స్పందించిన డాక్టర్ మట్టా**

**సంతోషం వ్యక్తం చేసిన పసుపులేటి**



**కల్లూరు ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి) :** మండల పరిధి కిష్టయ్య బంజరు గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,పసుపులేటి శ్రీనివాసరావు తన సొంత గ్రామమైన కిష్టయ్య బంజరు గ్రామానికి గత బిఆర్ఎస్ పార్టీ హయాంలో ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ను సోమవారం సత్తుపల్లి తన నివాసంలో కలిసి గ్రామ సమస్యలు గురించి మట్టా కు వివరించడం జరిగిందని,సానుకూలంగా స్పందించి వెంటనే పరిష్కారం చేస్తానని,పసుపులేటి శ్రీనివాసరావుకు,తోట సుబ్బారావు కు డాక్టర్ మట్టా హామీ ఇవ్వడం జరిగిందని పసుపులేటి తెలిపారు. శ్రీనివాసరావు,సుబ్బారావు, డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**చింతకాని, ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి :**



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు ఆర్థిక ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి చొరవతో సీతంపేట గ్రామంలో 3,2 వ వార్డ్‌లో కాలనీ లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులనుండి మంజూరైన సిసి రోడ్లకు జాల వీరబాబు ఇంటి నుండి పేరుబోయిన నాగేశ్వరావు ఇంటి వరకు, పేరుబోయిన నాగేశ్వరావు ఇంటి నుండి సారికి వెంకటేశ్వర్లు ఇంటి వరకు మరియు కొత్తపల్లి వెంకటనారాయణ ఇంటి నుండి మర్కపూడి వెంకటేశ్వర్లు ఇంటి వరకు సీసీ రోడ్ల నిర్మాణం కు శంకుస్థాపన ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు నారపోగు కొండలరావు, ఆళ్ల రవీందర్.. శాఖ అధ్యక్షులు కొత్తపల్లి బసవయ్య మరియు జాల లక్ష్మీనర్సు, జాల రమేష్, జాల శ్రీను మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పల్స్‌పోలీయో విజయవంతంగా నిర్వహించాలి

**- జిల్లా కలక్టర్ వి పి గౌతమ్**



**ఖమ్మం ఫిబ్రవరి,26 :**మార్చి 3వ తేదీన జిల్లాలో పల్స్‌పోలీయో కార్యక్రమాన్ని అనుబంధ శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 0-5 సంవత్సరాల వయస్సు చిన్నారులకు మార్చి 3వ తేదీ వేయనున్న పల్స్‌పోలీయో ఇమ్మ్యున్కెజేషన్ ఏర్పాట్లపై సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య, సంక్షేమ, గ్రామీణాభివృద్ధి అనుబంధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు, ఆదేశాలు చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 92,511 మంది 0-5 సంవత్సరాల లోపు చిన్నారులను గుర్తించడం జరిగిందని, మార్చి 3వ తేదీన వీరందరికి పల్స్‌పోలీయో ఇమ్మ్యున్కెజేషన్ కొరకు 4984 మంది సిబ్బందిని కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. 26 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 4 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో 30 ఆర్బన్ ప్రాంతాల్లో 252, రూరల్ ప్రాంతాల్లో 843, ట్రైబల్ ప్రాంతాల్లో 151 మొత్తం 1246 కేంద్రాలు, 70 మొబైల్ పాయింట్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని, వీటితో పాటు బస్‌స్టాండ్, రైల్వేస్టేషన్, జనసమూహాలు అధికంగా ఉండే ప్రాంతాలలో ప్రత్యేక శిభిరాలు ఏర్పాటు చేసి ఐదు సంవత్సరాలలోపు చిన్నారులందరికి పోలీయో చుక్కలు వేయాలని కలెక్టర్ సూచించారు. మార్చి 3 వ తేదీన జరిగే ఇమ్మ్యున్కెజేషన్ కార్యక్రమంలో మిగిలిన చిన్నారులకు మరుసటి రోజు ఇంటింటికి తిరిగి పోలీయో చుక్కలను వేయాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదికారి డా?సుబ్బారావు, డా?సైదులు, డా?ప్రమీల, డాక్టర్ ప్రశాంత్, జిల్లా పరిషత్ సి.ఇ. వినోద్, డి.ఇ.ఓ. సోమశేఖర్ శర్మ, డి.డి. సోషల్ వెల్ఫేర్ సత్యనారాయణ, ఎస్.ఇ. ట్రాన్సకో సురేందర్, బి.సి.వెల్ఫేర్ అధికారి జ్యోతి, జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి, అనుబంధ శాఖల జిల్లా అధికారులు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# ప్రమోషన్ల కు వయస్సు 50 సంవత్సరాలు పెంచాలి

**- పదో తరగతి ఆధారంగానే అంగనవాడి టీచర్ పోస్టులు ఇవ్వాలి - సిఐటియు డిమాండ్, కలెక్టరేట్ వద్ద ధర్నా**



**ఖమ్మం సిటీ, ఫిబ్రవరి 26, ప్రజాజ్యోతి**

అంగన్వాడి హెల్పర్స్ కు పాత పద్ధతి మాదిరిగానే ప్రమోషన్లకు వయస్సును 50 సంవత్సరాలు పెంచాలని టీచర్లకు ప్రమోషన్ కు పదవ తరగతి ఆధారంగానే ప్రమోషన్లు ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ య(సిఐటియు) తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి హెల్పర్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అంగన్వాడి హెల్పర్లు గత 50సంవత్సరాల నుండి అంగన్వాడి రంగంలో హెల్పర్లుగా విధులు నిర్వహిస్తున్నారని వారి ప్రమోషన్ల సందర్భంగా వయసు 50 సంవత్సరాలుగా ఉండేదని ప్రస్తుతము దానిని 45 సంవత్సరాల మార్చాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని అలాగే టీచర్ల ప్రమోషన్ కోసం వారికి విద్య గతంలో 10వ తరగతి పాస్ అయితే సరిపోతుందని ప్రస్తుతము వారి చదువును ఇంటర్ డిగ్రీ పాసైతేనే ప్రమోషన్ కల్పించే దానికోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని వాటిని విర్మించుకోవాలని పాత పద్ధతి లోనే వారి ప్రమోషన్ కల్పించాలని అలాగే గత 50 సంవత్సరాలు కాలం నుండి పనిచేస్తున్న అంగన్వాడీ హెల్పర్లు కానీ టీచర్లు కానీ వారు రిటైర్మెంట్ కానీ వివిధ కారణాలతో మరణించిన సందర్భంలో వారి కుటుంబంలో వారి వారసులకు ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత రెండు నెలల నుండి పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే మంజూరు చేయాలని పెండింగ్లో ఉన్న ఇంటి అద్దెలు వివిధ రకాల బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా అదనపు కలెక్టర్కు ఐ సి డి స్ జిల్లా ప్రాజెక్టు అధికారికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి కోటేశ్వరి అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పిన్నింటి రమ్య సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్ళ పల్లి మోహన్ రావు అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు పాపారాణి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగంపై పగబట్టిన మోడీ సర్కార్ తాకట్టు దిశగా వ్యవసాయ రంగం మద్దతు

# ధరలకు చెల్లు చీటి: రైతు సంఘం నేత బాగం హేమంతరావు

**కలెక్టరేట్ వద్ద ధర్నా**




**ఖమ్మం, ఫిబ్రవరి 26, ప్రజాజ్యోతి** :రైతాంగంపై మోడీ సర్కార్ పగబట్టినట్లుగా వ్యవహరిస్తుందని మూడేళ్లుగా ఆందోళనలో రైతులునేలకొరుగుతున్న కనీస సానుభూతిలేని చందంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగంహేమంతరావు తెలిపారు. కక్షపూరిత వైఖరి కారణంగానే వ్యవసాయ రంగం మరింత సంక్షోభంలోకి కూరుకుపోతుందని ఆయనఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం, సిపిఐ పిలుపు మేరకు సోమవారం కలెక్టరేట్ వద్ద భారీ ఆందోళన నిర్వహించారు.కలెక్టరేట్లోకి వాహనాలు పోకుండా అడ్డుకున్నారు.

పెద్ద సంఖ్యలో హాజరైన రైతులు కేంద్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలుచేశారు. ఆందోళనకా రులను ఉద్దేశించి బాగం హేమంతరావు మాట్లాడుతూ పారిశ్రామికవేత్తల తొత్తుగా మారిన మోడీవ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించడంతో పాటు వ్యవసాయ రంగాన్ని తాకట్టు పెట్టేందుకు మోడీ ప్రయత్నిస్తున్నారనితెలిపారు. ఆ క్రమంలోనే రైతు వ్యతిరేక, ప్రజాస్వామ్య వ్యతిరేకమైన మూడు నూతన సాగు చట్టాలను తీసుకు వచ్చారని ఈ సాగుచట్టాల రద్దు కోసం చారిత్రాత్మక పోరాటం నిర్వహించినా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. రైతాంగం చారిత్రాత్మకపోరాటాన్ని నిర్వహించి పెద్ద సంఖ్యలో ప్రాణాలను కోల్పోయినప్పుడు రద్దు చేస్తున్నట్లు ప్రకటించి ఇప్పుడు దొడ్డిదారిన సాగుచట్టాలను అమలు చేసేందుకు యత్నిస్తున్నారని హేమంతరావు తెలిపారు. మొత్తం వ్యవసాయ రంగాన్ని అంబానీ, అదానీలకు అప్పగించే ప్రయత్నంలో భాగమే రైతాంగంపై ప్రదర్శిస్తున్న దమనకాండ అన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతును ఇబ్బందులపాలు చేస్తున్న మోడీ సర్కార్ తగు మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలనియావత్ దేశ రైతాంగం పోరాడుతుంటే కనీస ఆలోచన ఈ ప్రభుత్వానికి లేకపోవడం శోచనీయమన్నారు. ప్రతి పంటకు మద్దతుధర ప్రకటించి అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్ చేస్తుందని స్వామినాథన్ సిఫారసును అమలు చేయడంతో పాటు మద్దతు ధర ప్రకటించేంత వరకు వివిధ రూపాలలో ఆందోళన కొనసాగుతుందని హేమంతరావు వాచ్చరించారు. రైతాంగ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన ప్రతి రైతు కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని,కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటుప్రసాద్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు,జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, యర్రా బాబు, ఎస్ కె జానిమియా, అజ్మీర రామ్మూర్తి, పోటు కళావతి, తాటివెంకటేశ్వరరావు, సిహెచ్ సీతామహలక్ష్మి, మిడికంటి చిన్నవెంకటరెడ్డి, రావి శివరామకృష్ణ, మేకల శ్రీనివాసరావు, జాగర్లమూడిరంజిత్ కుమార్, ప్రజా సంఘాల బాధ్యులు గాదె లక్ష్మి నారాయణ, తాటి నిర్మల, యానాలి సాంబశివారెడ్డి, నూనె శశిధర్,శాఖమూరి శ్రీనివాసరావు, ఇటికాల రామకృష్ణ, అబ్బూరి మహేష్, బోడా వీరన్న, బాగం ప్రసాద్, లక్ష్మణ్, పివి రావు, ఏనుగు గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## నీలాద్రి ఉత్సవ పోస్టర్ ఆవిష్కరణ



పెనుబల్లి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి): పెనుబల్లి మండల పరిధిలోని భువనప్పాలెం గ్రామంలో శివరాత్రి మహాదిన పర్వ సందర్భంగా నీలాద్రీశ్వర స్వామివారి సన్నిధిలో మార్చి 5 నుండి 9వ తారీకు వరకు ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. మార్చి 8వ తారీఖున స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరుగును. ఈ సందర్భంగా ఆలయ ఈవో వెంకటరమణ ఆధ్వర్యంలో సోమవారం పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సలహాదారులు మట్టా దయానంద్ హాజరయ్యారు. ఇంకా ఆలయ కమిటీ చైర్మన్ చీకటి చిన్న నరసింహారావు, వియ్యం బంజర సీఐ వెంకటేష్, ఎస్సై వెంకటేష్ మరి కొందరు పాల్గొన్నారు. మట్టా దయానంద్ ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినానికి ముస్తాబవుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పోస్టల్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మహాశివరాత్రి రోజున భక్తులు నీలాద్రీశ్వర ఆలయానికి అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుంటారు కావున భక్తులకు ఇటువంటి ఇబ్బందులు కలగకుండా రహదారి సదుపాయం, మంచినీటి సదుపాయం, స్నాన ఘట్టాలు, బాత్రూం సౌకర్యాలు, పార్కింగ్ ప్రదేశం, అన్నదానం, తీర్థ ప్రసాదాలు తగిన సౌకర్యాలు కల్పించాలని ఆలయ కమిటీ కు సూచనలు జారీ చేశారు. ట్రాఫిక్ నిబంధనలు, భద్రత వ్యవస్థను పటిష్టం చేయాలని పోలీస్ శాఖ వారికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం భక్తులకు అధికారులకు నాయకులకు కార్యకర్తలకు ముందుగా మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సహకారంతో సిసి రోడ్లు నిర్మాణం



**బోనకల్, ఫిబ్రవరి 26, ప్రజాజ్యోతి:**

మండల పరిధిలోని గోవిందాపురం(ఏ)గ్రామంలో సోమవారం వెంకట్ రావమ్మ ఇంటి వద్ద నుండి షేక్ ఫకీర్ సాహెబ్ ఇంటివరకు 54 మీటర్లు,ఓటు రోశయ్య ఇంటి వద్ద నుంచి షేక్ నాగుల్ ఇంటి వరకు 60 మీటర్లు, స్థానిక ఎస్సీ కాలనీ బడుగు లక్ష్మి ఇంటి వద్ద నుంచి మరీదు వెంకటేశ్వర్లు ఇంటి వరకు 45 మీటర్లు సుమారు ఆరు లక్షల సీసీ రోడ్లు మంజూరు చేయడంతో నిర్మాణపనులకు ఎంపిటిసి పారా శ్రీదేవి, గ్రామ మాజీ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు తో కలిసి శంఖుస్థాపన చేశారు.అదేవిధంగా ఆళ్లపాడు నుండి గోవిందాపురం మీదుగా ఆంధ్ర బోర్డర్ వరకు రెండు కోట్ల 90 లక్షల రూపాయల తారు రోడ్డు,గోవిందపురం(ఏ)ఎస్సీ కాలనీ నుంచి మోటమర్రి గ్రామం వరకు నాలుగు కోట్ల 20 లక్షలు కు రోడ్డు మంజూరు చేసినట్లు గ్రామ నాయకులు తెలిపారు.గ్రామ అభివృద్ధి కోసం భారీ ఎత్తున నిధులు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి గ్రామ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో గోవిందపురం ఎంపీటీసీ పారా శ్రీదేవి,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బాగం పాపారావు, గ్రామ మాజీ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు,మండల కాంగ్రెస్ నాయకులు భాగం నాగేశ్వరావు,గ్రామ కార్యదర్శి పరశు రాం,పారా వెంకట మోహన్ రావు పాల్గొన్నారు.